## మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట

• ఎంపీపీ మధుకర్‌రావు



గుండుమాల్ పెద్ద చెరువులో చేప పిల్లలను వదులుతున్న ప్రజాప్రతినిధులు

కోస్గి రూరల్, అక్టోబర్ 8: మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎంపీపీ మధుకర్‌రావు అన్నారు. ఆదివారం ఆయన ప్రభుత్వం పంపిణీ చేసిన చేపపిల్లలను గుండుమాల్ మండలం లోని పలు చెరువుల్లో మత్స్యకారులతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన చేప పిల్లల పంపిణీ లో భాగంగా గుండు మాల్ పెద్ద చెరువు, కేతినేని చెరువుల్లో 88,000 చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. ప్రభుత్వం మత్స్యకారులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రకాశ్‌రెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధికారి రాణాప్రతాప్, ఉప సర్పంచ్ రవీందర్‌రెడ్డి, మత్స్యకార సంఘం గ్రామ అధ్యక్షుడు కృష్ణయ్య, నాయకులు వెంకట్ రెడ్డి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



క్రీడాకారులకు సామగ్రిని పంపిణీ చేస్తున్న సర్పంచ్ చెన్నప్ప

నర్వ, అక్టోబర్ 8: మండలంలోని ఎల్లంపల్లి గ్రామంలో ఆదివారం సర్పంచ్ చెన్నప్ప ఆధ్వర్యంలో క్రీడాకారులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తున్నా రన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి కేసీఆర్ క్రీడా కిట్లు అందజేస్తున్నారన్నారు. యువకులు వీటిని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాధ వెంకటన్న, ఉప సర్పంచ్ నాగరాజు, క్రీడా కారులు,యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ



క్రీడాకారులకు టీ షర్టులు అందజేస్తున్న నవీన్‌కుమార్ రెడ్డి

మరికల్, అక్టోబర్ 8 : మండల కేంద్రంలో సోమవారం నుంచి నిర్వ హించనున్న మరికల్ సూపర్ లీగ్ క్రికెట్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఆదివారం మండల కేంద్రానికి చెందిన రాజమూర్ నవీన్ కుమార్‌రెడ్డి టీ షర్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, అందుకు తన వంతు సహాయ సహకారం అందిస్తా నన్నారు. క్రీడలతో స్నేహసంబంధాలు ఏర్పడతాయన్నారు. మరికల్ సూపర్ లీగ్ విజేతలకు నవీన్‌కుమార్ రెడ్డిరూ. 22,222, రన్నర్ జట్టుకు భజరంగ్‌దల్ పట్టణ అధ్యక్షుడు కుసూరి రవి రూ.11,111 నగదు అంద జేయనున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గొల్ల రాజేశ్‌యాదవ్, క్రీడాకారులు సురేశ్, వంటి, సత్యనారా యణ రెడ్డి, యువకమండలి అధ్యక్షుడు రవికిరణ్, మల్లేశ్ పాల్గొన్నారు.

## మహా సభలకు తరలివెళ్లిన నాయకులు

ఊట్కూర్, అక్టోబర్ 8: కృష్ణ మండలకేంద్రంలో ఆదివారం నిర్వ హించిన పీవైఎల్ మహా సభలకు బిజ్వారం, పాతపల్లి, కొత్తపల్లి, అవుసలోని పల్లి, చిన్నపొర్ల, పెద్దపొర్ల గ్రామాల నుండి పీవైఎల్ నాయకులు, కార్య కర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు సిద్ధు, తిరుమలేశ్, గోవర్ధ న్, రవి, బాలకిషన్, పరుశురాం, శ్రీను పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యమే లక్ష్యం

- మక్తల్ నియోజకవర్గంలో రూ.9 కోట్లతో 45 గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణం
- శరవేగంగా కొనసాగుతున్న పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

మక్తల్‌టౌన్, అక్టోబర్ 8: గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు సాగుతున్నారు. అందు కు అనుగుణంగా జనాభా ప్రాతిపదికన నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి వాటి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశారు. దీంతో ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యాలయ భవనాల నిర్మాణం చేపట్టారు. అందులో భాగంగా మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్, మాగనూర్, కృష్ణ, ఊట్కూర్, నర్వ మండలాల్లో నూతన గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణాల కోసం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారు. నియోజక వర్గంలో 45 గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు రూ.9కోట్ల నిధులు మంజూరు చేయించారు. దీంతో భవన నిర్మాణ పనులు శరవేగంగా కొన సాగు తున్నాయి.



మాదనపల్లిలో..



ఉప్పర్‌పల్లిలో నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనం

### రూ.9కోట్లతో..

మక్తల్ నియోజకవర్గంలో 45 గ్రామ పంచాయతీ భవనా లకు రూ.9 కోట్లు మంజూరు కాగా అందులో మక్తల్ మండలంలో 13 గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు రూ.2.60కోట్లు, మాగనూర్ మండలంలో 8పంచాయతీ భవనాలకు రూ.కోటి 60లక్షలు, కృష్ణ మండలంలో 7పంచాయతీలకు రూ. కోటి 40లక్షలు, ఊట్కూర్ మండలంలో 10పంచాయతీలకు రూ.2కోట్లు, నర్వ మండ లంలో 6పంచాయతీ భవనాలకు రూ.కోటి 20లక్షలు, మరికల్ మండలంలో ఒక గ్రామ పంచాయతీ భవనానికి రూ.20లక్ష మంజూర య్యాయి. దీంతో ఆయా గ్రామాల్లో భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగు తున్నాయి. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కృషి వల్లే మాగ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతు న్నాయని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పనుల్లో నాణ్యత



మక్తల్ నియోజకవర్గంలో 45 నూతన గ్రామ పంచాయ తీలకు భవనాలు మంజూర య్యాయి. అందులో 43 పం చాయతీల్లో భవన నిర్మాణాలు నాణ్యతతో యుద్ధ ప్రాతిపది కన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. మిగిలిన రెం డు గ్రామాల్లో పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం.

–మంగులాల్ నాయక్, పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజినీర్,మక్తల్

### ఎమ్మెల్యే చిట్టెం సహకారంతో..



నూతనంగా ఏర్పడ్డ మా గ్రామ పంచాయతీని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం. సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు గ్రామ పంచా యతీ కార్యాలయ భవనానికి రూ.20లక్షలు మంజూరు చేయిం చడంతో భవన నిర్మాణ పనులు చేపడుతున్నాం.

– మంజుల, మాదన్‌పల్లి సర్పంచ్

### కల సాకారమైంది



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సహకారంతో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు, మంచినీటి సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో గ్రామ మొదటి సర్పంచ్‌గా నాకల సాకారమైంది. గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.

– శ్రావణి, ఉప్పర్‌పల్లి సర్పంచ్

## బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

• ఎంపీపీ బక్క నర్సప్ప

దామరగిద్ద, అక్టోబర్ 8: ముఖ్య మంత్రి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్య మని ఎంపీపీ బక్క నర్సప్ప, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ భీమయ్యగౌడ్ అన్నారు. మండలంలోని వత్తుగుండ్ల, కంసాన్‌పల్లి గ్రామాల్లో ఆదివారం వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండలంలో ని అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి గడప గడపకు వెళ్లి వివరించి మళ్లీ కారుగుర్తుకు ఓటు వేసి ఎస్‌రెడ్డిని గెలిపించి కేసీఆ ర్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. బీఆర్ఎస్ యువనాయకులు లోకుర్తి గ్రామంలో యువకులను కలిసి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి ఎంత మార్పు వచ్చిందో వివరించి వచ్చే ఎన్నికల్లో మరోసారి ఎస్‌ఆర్‌రెడ్డి ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అంజి పుట్టి, కానుకుర్తి ఉప సర్పంచ్ జ్ఞానేశ్వర్, నాయకులు కేవీఎన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శెట్టి శ్రీని వాస్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.



లోకుర్తి లో గ్రామస్తులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన యువకుడికి సన్మానం

నారాయణపేట రూరల్, అక్టోబర్ 8: పేట మండలం కొల్లంపల్లి గ్రామపంచాయతీ నల్లగుట్ట తండాకు చెందిన అనిల్‌నాయక్ ఇటీవల వెలువ డిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఏఆర్ కానిస్టే బుల్‌గా ఎంపికయ్యాడు. ఆది వారం తండావా సులు అనిల్‌నాయక్‌ను అభినందించి సన్మానిం చారు. కార్యక్రమంలో రాజునాయక్, రాములునా యక్, రాందాస్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, భీమ్లానా యక్, మోహన్‌నాయక్, కృష్ణనాయక్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.



అనిల్‌నాయక్‌ను సన్మానిస్తున్న తండా వాసులు

## నేడు శివాజీ మహారాజ్ రథయాత్ర

నారాయణపేట, అక్టోబర్ 8: ఛత్రపతి శివాజీ మహారాజ్ రథయాత్ర సోమవారం ఉదయం 10గంటలకు పేట పట్టణా నికి చేరుకుంటుందని విశ్వ హిందూ పరిషత్, శ్రీరాం ఛత్రపతి సేన సభ్యులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఛత్రపతి శివాజీ పట్టాభిషిక్తుడై 350 ఏండ్లు పూర్తయిన సందర్భంగా అలంపూర్‌లో ప్రారంభమైన శివాజీ మహారాజ్ రథయాత్ర తెలంగాణ వ్యాప్తంగా కొనసాగనుందని అందులో భాగంగా పట్టణంలోని అంజనా గార్డెన్ ఫంక్షన్ హాల్ నుంచి సత్యనారా యణ చౌరస్తా వరకు బైక్ ర్యాలీగా శోభాయాత్ర కొనసాగనుం దని, అనంతరం సభా కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని రథయాత్రలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

## దివ్యాంగులకు ఉద్యోగావకాశాలు

కోస్గి రూరల్,అక్టోబర్ 8 : కమిట్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో విద్యావంతులైన దివ్యాంగులకు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవ కాశం కల్పించనున్నట్లు సంస్థ కో ఆర్డినేటర్ నారాయణమ్మ తెలి పారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ సోమవారం కోస్గి పట్ట ణంలో సమాఖ్య భవనంలో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయనున్న సమావేశంలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. పదో తరగతి నుంచి డిగ్రీ, పీజీ చదివిన 18 సంవ త్సరాల నుంచి 35 సంవత్సరాలు నిండిన దివ్యాంగ యువతీ యువకులకు హైదరాబాద్‌లో ఉచిత హాస్టల్, భోజన సదుపా యాలతో పాటు వైకల్యం దృష్టిలో పెట్టుకొని అవసరమైన ఉద్యోగం కల్పించనున్నట్లు తెలిపారు. మండలంలోని దివ్యాం గులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## డీజిల్ బంక్ లీజుకు టెండర్ల ఆహ్వానం

నారాయణపేట రూరల్, అక్టోబర్8: ఆర్టీసీ డిపో పరిధిలో పెట్రోల్ బంక్ లీజుకు ఇవ్వడానికి టెండర్ల ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ లక్ష్మీసుధ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు తెలంగాణ టీఎస్‌ఆర్టీసీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు. పేట డిపో పరిధిలో మక్తల్ బంక్ ఉందన్నారు. మిగతా వివరాల కోసం డిపో మేనేజర్ 9959226293 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.